# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 3 జూన్ 2024 పేజీలు 11


### జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

## జిహెచ్ఎంసి మరింత అభివృద్ధికి అందరి భాగస్వామ్యంతో అంకితభావంతో పని చేద్దాం : నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):తెలంగాణ రాష్ట్రం మరింత అభివృా ఎద్ధి పథంలో పయనించేలా , జిహెచ్ఎంసి అభివృాఎద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా అంకితభావంతో పని చేయాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, కమిషనర్ రోనాల్డ్ రోస్ లతో కలిసి పోలీసు వందనం స్వీకరించి న పిదప డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి , కమిషనర్ రోనాల్డ్ రోస్ తో కలిసి మేయర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... జిహెచ్ఎంసి లో ప్రజల అవసరాలను దృాఎష్టిలో ఉంచుకొని నగర అభివృాఎద్ధికి అందరూ భాగస్వాములు కావాలని, సమిష్టి కృా ఎషితో అంకిత భావంతో పని చేద్దామని అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నగర ప్రజలకు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో ఎందరో తమ ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడి అసువులు బాసిన వారందరికీ ఈ వేడుకల సందర్భంగా మేయర్ నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అన్ని వర్గాల ప్రజలు ఎగిసి పడి, ఐక్యంగా పోరాటం చేయడం మూలంగా 2014 జూన్ 2న రాష్ట్రం ఏర్పడిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కోడ్ ఉన్నందున జిహెచ్ఎంసి లో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృాఎద్ధి కార్యక్రమాలను వివరించలేదు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వివిధ విభాగాల ఉన్నతాధికారులు ఈ.ఎన్.సి జియో ఉద్దీన్, ఈవిడిఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, సిఈ దేవానంద్, అడిషనల్ కమిషనర్లు కె.శ్రీవాత్సవ, నళిని పద్మావతి, గీత రాధిక, సునంద, యాదగిరిరావు, సత్యనారాయణ, సిసిపి రాజేంద్ర ప్రసాద్ నాయక్, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, చీఫ్ అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వరరెడ్డి, ఎస్టేట్ డైరెక్టర్ భాషా, చీఫ్ ఎంటమాలజి డాక్టర్ రాంబాబు, ఎసిపి శ్రీనివాస్, సుదర్శన్ ఖైరతాబాద్ జోన్ ఎస్ ఈ రత్నాకర్, ఎలక్ట్రికల్ ఈఈ మమత, శరత్ చంద్ర ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు..

### రాష్ట్రంలో హైదరాబాద్ జిల్లాను

## నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో హైదరాబాద్ జిల్లాను నెంబర్ వన్‌గా ఏర్పడేలా చిత్తశుద్దితో,క్రమశిక్షణతో,పట్టదలతో పనిచేసి, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలపాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది దినోత్సవంను పురస్కరించుకుని ఆయన తొలుత పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన తర్వాత అందరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకుని కొత్త శకంలోకి అడుగు పెడుతుందని, భారతదేశంలోని ప్రతి రాష్ట్రం ఒక ఆదర్శవంతమైన రాష్ట్రం కావాలని, అందరు కష్టపడి పనిచేసినప్పుడే రాష్ట్రం అభివృద్ధిపథంలో ముందుకు సాగుతుందన్నారు. హైదరాబాద్ జిల్లాను ఇతర జిల్లాలకు రోల్ మోడల్‌గా,రాష్ట్రంలోనే నెంబర్ వన్ జిల్లాగా నిలిపేందుకు హైదరాబాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు చిత్తశుద్ధి,క్రమశిక్షణతో పనిచేయాలని ఆయన సూచించారు. హైదరాబాద్ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు వేగవంతంగా పూర్తి చేద్దామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరు పాటిల్ హేమంత్ కేశవ్, డి.ఆర్.ఓ. వెంకటాచారి,జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణా ఆవిర్భావ వేడుకలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ అవినాష్ మహంతి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆయన జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... ముందుగా అందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 2014, జూన్ 2న, అధికారికంగా ఏర్పడిందన తెలంగాణ రాష్ట్రం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుందన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్పూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమానికి

మిగతా 2లో



# అమరులకు నివాళులర్పించిన గంజి శ్రీనివాస్ నేత



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ ఉద్యమం లో అమరులైన అమరులకు కాంగ్రెస్ వీవర్ సెల్ ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్ నేత ఘనంగా నివాళులర్పి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ తెలంగాణ జీవనశైలిలో భాగం బానిసత్వం తెలంగాణ భరించదు. ప్రేమను పంచడం పెత్తనాన్ని ప్రశ్నించడం మన తత్వం. ఆకలినైనా భరిస్తాం కానీ స్వేచ్ఛను హరిస్తే సహించం. దాశరథి చెప్పినట్టు తెలంగాణ అమాయకపు నెరజానే కానీ... అన్యాయం జరిగితే తిరగబడే నైజం కూడా మనకుంది. సంక్షేమ ముసుగులో ప్రజాస్వామ్యాన్ని చేరబట్టాలని చూస్తే తెలంగాణ భరించదు. ఈ జాతికైనా తన సంస్కృతి తన అస్తిత్వం. ఆ సంస్కృతిని కాపాడడం ప్రభుత్వాల బాధ్యత. బోనం నుండి బతుకమ్మ వరకు, సాయుధ పోరాటం నుండి స్వరాష్ట్ర ఉద్యమం వరకు మన సంస్కృతి, మన చరిత్ర గొప్పది. సమ్మక్క సారలమ్మ నుండి జోగులాంబ వరకు భద్రాద్రి రాముడు నుండి కొమరం భీమ్ వరకు అమరుల త్యాగాలు హక్కుల ఉద్యమాల వంటి వాటితో తెలంగాణ గొప్ప చారిత్రాత్మక వారసత్వాన్ని కలిగి ఉంది ఈ సంస్కృతికి చరిత్రకు పునర్జీవం జరగాలని అన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ముగింపు ఉత్సవాలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : 10వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ప్రగతి నగర్ అమరవీరుల స్థూపం వద్ద, 22వ డివిజన్ జగన్ స్టూడియో సర్కిల్ వద్ద జాతీయ జెండాను, బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల స్మృతి మాకు నిత్య స్ఫూర్తి, మీ కీర్తి తరతరాలకు తరగని దీప్తి, మీ త్యాగం మహోన్నతం, మీ స్మరణం చైతన్య జ్వలనం మీ ఆశయాల సాధనే మా లక్ష్యం, సకల జనుల సౌభాగ్యమే మా గమ్యం. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉద్విగ్న భాగస్వాములైన కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, మేధావులు, కవులు, కళాకారులు, జర్నలిస్టులు, విద్యార్థులు, మహిళలు, యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గౌరవ కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, ఆయా డివిజన్ తెరాస పార్టీ



అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, మహిళా నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఓలెడ్ పెన్ డిస్ ప్లే వాకోమ్ మూవింక్‌ను లాంచ్ చేసిన వాకోమ్



మాదాపూర్,మేజర్ న్యూస్ : ఇండియా -- డిజిటల్ పెన్ ఇంక్ సొల్యూషన్స్ యొక్క ప్రముఖ ఆవిష్కర్త వాకోమ్ తన మొట్టమొదటి ఓలెడ్ పెన్ డిస్ ప్లే.. వాకోమ్ మూవింక్ ను నేడు లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. సృజనాత్మకత గల వృత్తి నిపుణులు, డిజిటల్ ఆర్టిస్టులు డిజైన్ స్టూడెంట్ల అవసరాలకు అనుగుణంగా ఓలెడ్ పెన్ ను రూపొందించినట్లు పేర్కొంది.వాకోమ్ ప్రో పెన్ 3 అందించే ప్రొఫెషనల్ పెన్ అనుభవంతోపాటు అద్భుతమైన 13.3 అంగుళాల పూర్తి హెచ్ డి ఓలెడ్డిస్ ప్లేతో సూపర్ స్లిమ్ గా కనబడే, అల్ట్రా లైట్, పోర్టబుల్ పరికరమైన వాకోమ్ మూవింక్ సరికొత్త ఉత్పత్తి కేటగిరిలో అందుబాటులో ఉండే ధరకే దొరుకుతుంది. ఎందుకంటే ఇది అనేక ఆపరేటింగ్ సిస్టమ్ లపై పనిచేస్తుంది కాబట్టి వినియోగదారులు దీని పనితీరు, కచ్చితత్వం మరియు ప్రధాన ఆపరేటింగ్ సిస్టమ్ పై ఏ మాత్రం రాజీపడనవసరం లేకుండా అన్ని సాఫ్ట్ వేర్ అవసరాలకు అనుగుణంగా పనిచేస్తుంది.వాకొమ్ అద్భుతమైన తన కొత్త ఉత్పత్తిని లాంచ్ చేయడం ద్వారా డిస్ ప్లే టెక్నాలజీ రంగం యొక్క భావితరంలోకి అడుగుపెట్టింది. అద్భుతమైన 13.3 అంగుళాల, పూర్తిస్థాయి హెడ్ ఓలెడ్ డిస్ ప్లేతో సూపర్ స్లిమ్ గా ఉండే, అల్ట్రాలైట్, దృఢమైన వాకోమ్ మూవింక్.. డ్రాయింగ్ మరియు ఇంకింగ్ ను తన మూవింగ్ మరియు పోర్టబులిటితో ఏకం చేస్తుంది. పనితీరులో ఏమాత్రం రాజీ పడకుండా కచ్చితత్వంతో పనిచేస్తుంది అని వాకోమ్ ఇండియా డైరెక్టర్ రాజీవ్ మాలిక్ అన్నారు.

# మండల స్థాయిలో వాలీబాల్, కబడ్డీ పోటీలు

## విజేతలు కబడ్డీలో సింగూర్ టీం, వాలీబాల్‌లో ముద్దాయిపేట టీంలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : పుల్కల్ మండల కేంద్రమైన సింగూర్ లో దర్గా పీఠాధిపతి మహ్మద్ అబిద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ సహేబ్ ఆధ్వర్యంలో హజ్రత్ మహ్మద్ పీర్ బాబన్ షా వలీ ర.హ దర్గ షరీఫ్, ఖాజా బందననవాజ్ ఉర్సు ఉత్సవాలను పుర్కరించుకొని ఆదివారం నాడు కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించగా మండలోని వివిధ గ్రామాల నుండి కబడ్డీ 12 టీంలు, వాలీబాల్ 18 టీంలు పాల్గొన్నాయి. ఈ క్రీడ పోటీలలో క్రీడకారులు ఉత్సహంగా పాల్గొని పోటీ పడ్డారు. కబడ్డీ



విజేతలుగా ప్రథమ బహుమతి సింగూర్ టీం, ద్వితీయ బహుమతి మింపూర్ టీం కైవసం చేసుకోగా, వాలీబాల్ పోటీలలో ప్రథమ బహుమతి ముద్దాయిపేట టీం కాగా ద్వితీయ బహుమతి మునిపల్లి టీం విజేతలుగా నిలిచింది. వీరికి దర్గా పీఠాధిపతి మహ్మద్ అబిద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ సహేబ్, సింగుర్ సర్పంచ్ రాజాగౌడ్, ఉప సర్పంచ్ మదార్, చేతుల మీదగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌస్ సాహేబ్, సయ్యద్ అజ్మత్, తజోద్దీన్, ఖయ్యూమ్, నసీరుద్దిన్, నఖీబ్, షాహేద్ తదితరులు పాల్గొన్నారు.



## సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా తెలంగణా ఆవిర్భావ వేడుకలు

మొదటి పేజి తరువాయి :

సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డి. జోయెల్ డేవీస్, ఐహీఎస్., మాదాపూర్ డీసీపీ డా. జి. వినీత్, ఐపీఎస్., శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి, ఐపీఎస్., బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, ఐపీఎస్., రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, ఐపీఎస్., మేడ్చల్ డీసీపీ నితికా పంత్, ఐపీఎస్., సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ నర్సింహా కొత్తపల్లి, డీసీపీ కె. ప్రసాద్, ఉమెన్ చైల్డ్ సేఫ్టీ డీసీపీ సృజన కర్ణం, ఎస్బి డీసీపీ సాయి శ్రీ, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ డివి శ్రీనివాసరావు, ఐపీఎస్., లా అండ్ ఆర్డర్ డీసీపీలు, ఏడీసీపీలు, ఏసీపీలు, సిఏఓ అడ్మిన్ గీత, సిఏఓ అకౌంట్స్ చంద్రకళ, ఇన్స్పెక్టర్లు, మినిస్టీరియల్ స్టాఫ్ , సిబ్బంది హాజరయ్యారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



కే.పీ.హెచ్.బీ. కాలనీ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర 10వ ఆవిర్భావ వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కె పి హెచ్ బి కాలనీ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. రాజీవ్ రోటరీ వద్ద పతాక ఆవిష్కరణ చేసి, రాష్ట్రగీత ఆలాపన చేసి, కేక్ కట్ చెయ్యటం జరిగింది. టెంపుల్ బస్ స్టాప్ వద్ద పతాక ఆవిష్కరణ చేసి మిఠాయిలు పంచటం జరిగింది. రమ్య గ్రౌండ్ వద్ద గల కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద పతాక ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. రోడ్ నెంబర్ 1లో గల గాంధీ విగ్రహం వద్ద పతాక ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయం వల్లనే ఈ రాష్ట్రం ఏర్పడిందని వేరే వాళ్ళతో సాధ్యం అయ్యేదే కాదని, రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి ఆమె రుణం తీర్చుకున్నారని, ప్రభుత్వం ప్రకటించిన అన్ని పథకాలు అమలావుతాయని, ప్రజాపాలన సాగుతుందని, అమరుల కుటుంబాలను, ఉద్యమకారులను గౌరవించుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి కార్యదర్శి, కొ ఆప్షన్ మెంబెర్ గాలి బాలాజీ, కూకట్పల్లి పట్టణ మాజి అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు రజిత, అరవింద్ రెడ్డి, పొడుగు అప్పారావు, రంగస్వామి, పి అర్ నాయుడు, ఫణింద్ర,రామారావు,పిడికిటి గోపాల్ చౌదరి,రాజేష్ గౌడ్, మేకల మైకేల్, బచ్చు మల్లి,టైగర్ రాజేష్, సుబ్బు,నితీష్ గౌడ్,నళినికాంత్, సంధ్యారాణి, వరలక్ష్మి, లక్ష్మి అరవింద,సుందరి లు పాల్గున్నారు.

## హెచ్ఎండిఏ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

### ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మెట్రోపాలిటీ కమిషనర్ దాన కిషోర్ జాతీయ జెండాను ఎగురవేశారు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : హెచ్ఎండిఏ ప్రధాన కార్యాలయంలో ఆదివారం రోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎం దాని కిషోర్ హాజరై జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. అనంతరం తెలంగాణ ఆవిర్భావం ఉద్దేశించి దాన కిషోర్ మాట్లాడుతూ.. ఎంతో మంది అమరవీరుల త్యాగ ఫలితంగానే స్వరాష్ట్రం సిద్ధించిందని అన్నారు. అనంతరం ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ మెట్రోపాలిటన్ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలి హెచ్ఎండిఏ సెక్రటరీ చంద్రయ్య, ప్లానింగ్ డైరెక్టర్స్ విద్యాధర్ ,శ్రీనివాస్ , సిపిఓలు, పీవోలు, ఇంజనీర్స్ ఎస్సీ యూసుఫ్ హుస్సేన్, సి ఏ ఓ విజయలక్ష్మి , హెచ్ఎండిఏ ఉద్యోగులు పాల్గొన్నారు

# అమరవీరుల ఆశయసాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలి : కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ కలను నిజం చేయడంలో తమ జీవితాన్నీ త్యజించిన అమరవీరుల ఆశయసాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలనీ, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం ప్రగతి నగర్ సీనియర్ నాయకులు చల్లా సుధీర్ రెడ్డి అధ్యక్షతన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ మూడు వానరాల ( త్రీ మంకీస్ ) కూడలి నందు తెలంగాణా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, టి. పి.సి.సి అధ్యక్షులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్. ఎం. సి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డిలు పాల్గొని తెలంగాణా అమర వీరుల జ్ఞాపక స్థూపం వద్ద అమర వీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మలిదశ తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్న పోరాట వీరులను శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరవింద్ నాయుడు, బలవంత్ రెడ్డి, చిరంజీవి, వీరబాబు, మహేష్, రమేష్, పలు డివిజన్ల అధ్యక్షులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

# ఘనంగా ఎన్. జయశంకర్ పదవీ విరమణ కార్యక్రమం



ఆల్వాల్, మేజర్ న్యూస్,: ఇబ్రహీం పట్నం 3వ పటాలం ఏ. ఆర్. ఎస్. ఐ., గా పదవీ విరమన్స్ పొందిన ఎన్ జైశంకర్ చురుకైనా నిజాయిటీ గల పోలీస్ వ్యక్తి, నిశ్వార్ధం, నిబద్ధతతో కేటాయించిన అన్ని శాఖలలో తన విధులను నరవర్తించ్చారని పదవీ విరమణ కాసర్యక్రమానికి హాజరైన పలువురు వక్తలు కొనియాడారు. జాము శంకర్ 2018 లో ఏ. ఆర్. ఎస్. ఎస్.. ఐ, పదోన్నతి పోండి 3వ పటాలం ఇబ్రహీమ్ ఓట్నం కు రావడం జరిగిందని, ఆయన సేవలకు 2019-2023, ఘన తంత్రం దినోత్సవ వేడుకలు సందర్బంగా ఉత్తమ సేవ పథకం అవార్డ్ పొందారని, తెలిపారు. అంటే కాకుండా ప్రతిభవంతమైన సేవ కు గాను జానవారు 26-2023 లో ఇండియన్ పోలీస్ మెడల్ (ఐ. పి. ఎమ్.) ను పొందారని వివరించారు. జై శంకర్ -కాంచన (లెట్ ), ఇద్దరు కూతుర్లు,, ఉన్నారని ఐ కార్యాక్రామాంకో ఇబ్రహీమ్ పట్నం మూడవ బేటాలియాన్ కామాండెంట్ పి. మురళికృాఎష్ణ, అడిషనల్ కమాండెంట్స్, టీ. గంగా రామ్, ఎమ్. సురేష్, అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస్, ఆర్. ఐ., శ్రీనివాస్, ప్రపంచం పర్యావరణ సంస్థ అధ్యక్షులు సి. హెచ్. భద్రులు, పాల్గొని ఘనంగా సన్మానుంచారు.

# జియాగూడలోని చారిత్రాత్మకమైన శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చిన భక్తులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః జియాగూడలోని చారిత్రాత్మకమైన శ్రీరంగనాథ స్వామి ఆలయంలో శనివారం రాత్రి శ్రీరంగనాథస్వామివారి బ్రహ్మోత్సవాల అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టీవారు దేవాలయ ప్రాంగణాన్ని,బ్రహ్మోత్సవాల రథంను ఎంతో అందంగా ముస్తాబు చేశారు. శ్రీదేవి,భూదేవికి ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా విభిన్న పువ్వులతో అందంగా రథాన్ని ముస్తాబు చేసి, ఆ రథంలోనే శ్రీరంగనాథస్వామి వారిని, శ్రీదేవి,భూదేవి విగ్రహాలను ప్రతిష్టించి,పురవీధులగుండా భక్తులతోకల్సి భారీ ఊరేగింపుగా ఆలయంనుంచి బయలుదేరి,ఈ ఊరేగింపు పురానాపూల్ చౌరస్తావరకు కొనసాగించి, తిరిగి ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టీ ఎస్.టి. చారి, ఆలయ ప్రధాన పూజారులు శేష మహరాజ్ల ఆధ్వర్యంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో కార్పొరేటర్ శంకర్ యాదవ్, నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ,బి.జె.పి., కాంగ్రెస్,బి.ఆర్.ఎస్.వివిధ కుల సంఘాలు,బస్తీ సంఘాల ప్రతినిధులు పాల్గొని స్వామివారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.

# అనాథలకు కడుపునిండా అన్నం పెట్టడం తమకెంతో ఆనందాన్ని ఇచ్చింది : చలసాని భారతి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అనాథలకు ఒక పూట కడుపునిండా అన్నం పెట్టడం తమకెంతో ఆనందాన్ని ఇచ్చిందని చలసాని భారతి తెలిపారు. ఆదివారం ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాదేవపురం గాజులరామారంలో ఉన్న కేర్ అండ్ లవ్ అనాథ శరణాలయంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షురాలు చలసాని భారతి మాట్లాడుతూ ప్రతి తల్లి తండ్రి తమ పిల్లల పుట్టిన రోజులు ఇలా వీళ్ళతో సెలబ్రేట్ చేసుకుంటే పిల్లలకు కూడా మంచి విలువలు నేర్పినవాళ్ళం అవుతామని అన్నారు. ఇప్పుడు ఉన్న జనరేషన్ కి అది ఎంతో అవసరమని, మా సంస్థ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో ఇంకా ముందు ముందు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు చలసాని భారతి తో పాటు జనరల్ సెక్రెటరీ గూడూరు శ్రీలత పాల్గొన్నారు.




కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ భారతీయ జనతా పార్టీ బీసీ మోర్చా అధ్యక్షులు గణేష్ గౌడ్,ఎస్సీ మోర్చా అధ్యక్షులు దయానంద్ అధ్యర్యంలో అదివారం తెల ంగాల రాష్ర అవతర దినోత్సవ వేడుకులు కుషాయిగూడ బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హజరైనారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాసుల సురేందర్ గౌడ్,లక్ష్మణ్ గౌడ్,తాళ్ల అనంద్ గౌడ్,మర్రి మోహన్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు నాధం, మల్లేష్ వంశరాజ్, విద్యాసాగర్,రాజేష్ వంశరాజ్ ,శంకర్ వంశరాజ్, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర 10 అవతరణ దినోత్సవం పురస్కరించుకొని, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో గాంధీభవన్ నుంచి అమరవీరుల స్థూపం వరకు శాంతి ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ శాంతి ర్యాలీని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ప్రారంభించారు. ఈ శాంతి ర్యాలీ లో సేవాదళ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు **కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్....**

# త్యాగాల తెలంగాణ అందరిదీ : బిజెపి నేతల



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఎందరో త్యాగాల కారణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా. కే. లక్ష్మణ్ అన్నారు. అనంతరం బిజెపి నగర కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం కోసం ఎంతోమంది ప్రాణత్యాగాలు చేశారని ఆయన గుర్తు చేశారు. మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసిన కారణంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఆయన తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భారతీయ జనతా పార్టీ ప్రముఖ పాత్రను పోషించిందని గౌతమ్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు శ్యామ్ సుందర్ గౌడ్, పూస రాజు, కార్పోరేటర్ ఉమా రమేష్ యాదవ్, శ్యామ్ రాజ్, వనం రమేష్, సూర్య ప్రకాష్ సింగ్, వినోద్ యాదవ్, రమేష్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, నాగరాజ్ తదితరులు పాల్గోన్నారు.

## చున్న పాషా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట ఆంజనేయ నగర్ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ మూసా పేట డివిజన్ మాజీ అధ్యక్షుడు చున్నుపాషా ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జీ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ను ఎగురవేశారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ బంగారు తెలంగాణ గా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇప్పుడే నిజమైనా తెలంగాణ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్ యాదవ్, తూము మనోజ్ కుమార్, వేణు, ఎల్లేష్ యాదవ్, సచిన్, నయీమ్, ఖాజా, అల్లు, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

# మునుముందు కాంగ్రెస్ సర్కారు చేయూతతో నగర సుస్థిరాభివృద్ధి : కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : 60 ఏళ్ల ప్రజల సుదీర్ఘ పోరాటం ఫలితంగా పదేళ్ల క్రితం సోనియాగాంధీ సహకారంతో తెలంగాణ స్వరాష్ట్రం కల నెరవేరిందని, మునుముందు కాంగ్రెస్ సర్కారు చేయూతతో నగర సుస్థిరాభివృద్ధి చెందుతుందని కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బాచుపల్లి తహసీల్దార్ కార్యాలయం పరిసరాల్లో తెలంగాణా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్. ఎం. సి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డిలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల అధ్యక్షులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

# లోక్‌దళ్ ఆధ్వర్యంలో అమరులకు నివాళి

అంబర్‌పేట, మేజర్న్యూస్ః భారత జాతీయ లోక్‌దళ్ (ఓం ప్రకాష్ చౌతాలా) పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పుళ్లూరి వెంకట రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో అమరులకు ఘన నివాళి అర్పించారు. హిమాయత్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి, అమరులకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల త్యాగాలను ప్రభుత్వం గుర్తించాలన్నారు. అమరుల కుటుంబాలను అదుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గన్‌పార్క్ అమరవీరుల స్థూపం నుంచి అమరజ్యోతి వరకు కొవ్వొత్తుల ర్యాలీ

## అమరులకు ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్లు





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. హైదరాబాద్ గన్పార్క్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్యాండిల్ ర్యాలీని ప్రారంభించారు. గన్పార్క్‌లోని తెలంగాణ అమరవీరుల స్థూపం నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ఎదురుగా ఉన్న అమరజ్యోతి వరకు క్యాండిల్ ర్యాలీ కొనసాగింది. అమరవీరుల స్థూపానికి పుష్పాంజలి ఘటించి, జ్యోతిని వెలిగించి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఘన నివాళి అర్పించి, కొవ్వొత్తుల ర్యాలీ లోపాలొ న్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర , ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ తాత మధు , మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు , కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ . ఉప్పలపాటి శ్రీకాంత్ . జూపల్లి సత్యనారాయణ , మంజుల రఘునాథ్ రెడ్డి, రోజాదేవి రంగరావు , మాజీ కార్పొరేటర్లు సాయి బాబా, మాధవరం రంగరావు,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఎంతో మంది అమరుల త్యాగ ఫలమే నేడు మనము అనుభవిస్తున్నాం అని , ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసుకున్న అమరుల త్యాగాలను స్మరించుకునే రోజు అని అదేవిధంగా అమరుల త్యాగాల ఫలితం తో సాధించిన తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న ప్రతి ప్రజానీకానికి అభివృఎద్ధి అనే మార్క్ ను మీ ఆశీస్సులతో అభివృఎద్ధి మార్క్ ను చేసి చూపించమని ఎమ్మెల్యే గాంధీ గారు పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వం లో 10 ఏండ్లలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు వెళుతూ బంగారు తెలంగాణ దిశగా సాగింది అని ,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చావో రేవో తేల్చుకునేందుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2009 నవంబర్ 29 న ఆమరణ దీక్ష చేపట్టారు .కేసీఆర్ దీక్ష తెలంగాణ అంతటా ఉద్యమ స్ఫూర్తి రగిల్చింది .తెలంగాణ ఉద్యమాలు చరిత్ర పుటల్ని సువర్ణాక్షరాలతో లిఖించి ,శాంతి మార్గంలో లక్ష్య తీరాలను చేరాయి . ఆనాటి అమరవీరుల త్యాగాల ఫలితమే ఈ రోజు బంగారు తెలంగాణ ఏర్పడింది.దేశం లో ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టలేని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఘనంగా జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని ఆదివారం గన్‌ఫౌండ్రిలోని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ప్రాంగణంలో టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా స్కూల్ ఏడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,కార్యదర్శి ఎం.భాస్కర్,అసోసియేట్ ప్రెసిడెంట్ వి. డేవిడ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి,అసిస్టెంట్ కమీషనర్ నర్సింగ్‌రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి ప్రత్యేకంగా జాతీయ జెండాను ఏగురవేశారు. అనంతరం యూనిట్ ప్రతినిధులు ప్రత్యేకంగా ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ప్రతినిధులు కోశాధికారి ప్రేమ్‌కుమార్,జాయింట్ సెక్రెటరి జయంతిరెడ్డి, సభ్యులు ముజాహిద్,రజిత, కనీజ్ ఫాతిమా, సూర్య,జాకీర్, ప్రవీణా,అజ్మత్, జేమ్స్,వెంకటేష్, అర్చన,మంజుల,నర్సింహా,రేణుకా, సురేష్, రాజేందర్, రాణి, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ శ్రీచైతన్యలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : స్థానిక జూబ్లీహిల్స్ లోని శ్రీ చైతన్య సిబిఎస్ఈ స్కూల్ లో 2 జూన్, ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నిరోష పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. హాజరైన అద్యాపక బృఎందం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని గానం చేయడంతో పాటు జై తెలంగాణా అని నినదిస్తూ తెలంగాణ రాష్ట్ర గొప్పదనాన్ని వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నిరోష మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంగా 10 సంవత్సరాల క్రితం ఉమ్మడి రాజధాని హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అయితే నేటి నుండి తెలంగాణకు ఏకైక రాజధానిగా హైదరా బాద్ నిలువనుందని ప్రగతి పథంలో తెలంగాణ ముందుకు దూసుకెళ్లడం తథ్యమనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లో రాష్ట్రం సర్వతోముఖాభివృఎద్ధి చెందాలని ప్రజలంతా ఐక్యంగా రాష్ట్ర అభివృఎద్ధికి కృఎషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డీన్, సి/ఎం ఇన్ చార్జి సివిల్స్ ఇన్ చార్జి అధ్యాపక బృఎందం,పిఇటిలు తదితరులు పాల్గొన్నారు.,,,,

## నాంపల్లి నియోజకవర్గంలో జాతీయ పతాకాన్ని ఏగురవేసిన బి.జె.పి. కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం నాంపల్లి నియోజకవరగలో బి.జె.పి. నాంపల్లి నియోజకవర్గం కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని జాతీయ పతాకాన్ని ఏగురవేసి,అందరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా భరతమాత చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆప్ కార్యాలయంలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

### తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి

### - జాతీయ జెండాను ఎగరేసిన రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గత బిఆర్ఎస్ ప్రభుత్వం నీళ్లు, నిధులు, నియామకాలు అందించక రాష్ట్ర ప్రజలను దగా చేసిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలనీ ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ కోరారు. ఆదివారం లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, డా. సోలొమన్ రాజ్, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు, యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ ముల్లంగి, అధ్యక్షులు అక్షయ్ రెడ్డి, అధికార ప్రతినిధి జావేద్ షరీఫ్, నేతలు దర్శనం రమేష్, ఎండి. సోహైల్, శివాజీ, ఫణి భూషణ్, పవర్, కొడంగల్ శ్రీనివాస్, వైశాలి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధికి, సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతా

### ఎన్జీఓస్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా గెలిపించండి

### నామినేషన్ దాఖలు చేసిన సామాజిక సేవకులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎన్జీఓస్ కాలనీ వాసిగా, కాలనీ అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తనపై నమ్మకంతో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో తనను అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా గెలిపించాలని సామాజిక సేవకులు, వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి కోరారు. ఈనెల 16వ తేదీన జరుగనున్న ఎన్జీఓస్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలను పురస్కరించుకొని సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి కాలనీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా పోటీ చేయడం కోనం ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. సమాజ హితం కోరుతు తాను చేస్తున్న సేవలను గుర్తించి, కాలనీ అభివృద్ధి కోసం సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి తాను చేసిన కృషిని చూసి తనను కాలనీ జాయింట్ సెక్రటరీగా గెలిపించాలని ఈ సందర్భంగా మూర్తి కాలనీ వాసులను కోరారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

### లక్ష్మీ గణపతి ఆలయంలో బ్రహ్మ కమలం, సింహాచలం మొక్కలు నాటారు.



శేరిలింగంపల్లి, మేజర్ న్యూస్ :పది వసంతాలు పూర్తిచేసుకుని 11వ వసంతంలోకి పయనిస్తున్న శుభ తరుణంలో 10వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని లక్ష్మీ గణపతి దేవాలయం ప్రాంగణంలో పవిత్రమైన బ్రహ్మ కమలం మొక్క, సింహాచలం సంపంగి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో శిల్పా ఎంక్లేవ్ సెక్రటరీ జయ కుమార్ , ప్రెసిడెంట్ ప్రసాద్ , సైబర్ సిటీ సర్కిల్ ప్రెసిడెంట్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ 327 ఐ ఎన్ టి యు సి కే. వెంకటేశ్వర్లు బుక్క భాస్కర్, మహేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ రాబోయే కాలంలో ఉష్ణోగ్రత తగ్గాలంటే మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి.

# సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం : బండి రమేష్

▶▶ అమరుల త్యాగఫలితమే తెలంగాణ సతీష్ రెడ్డి ▶▶ శేరి సతీష్ రెడ్డి, గాలి బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఏఐసిసి జాతీయ నాయకురాలు సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం గా ఆవిర్భవించిందని, ఆమె రుణం తీర్చుకోలేనీదని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, గాలి బాలాజీ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి రాజీవ్ గాంధీ సర్కిల్ , రమ్య గ్రౌండ్ , టెంపుల్ బస్ స్టాప్, బాలాజీ నగర్ గాంధీ విగ్రహం , బాలాజీ నగర్ విజయదుర్గ హొటల్ దగ్గర వారు హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి, గాలి బాలాజీ మాట్లాడుతూ.. అమరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. సోనియా సోనియా గాంధీతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని తెలిసి, యువకుల బలిదానాలను ఆపడానికి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ యావత్ ఆమెకు రుణపడి ఉండాలన్నారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని ఎల్లవేళలా గుర్తించుకుంటారని అన్నారు. అమరుల ఆశయ సాధన లక్ష్యంగా ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ కి రాష్ట్ర అభివృద్ధి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ పది సంవత్సరాలు ముగించుకొని 11 సంవత్సరంలో అడుగుపెడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, రాజపుత్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు పొన్నం రజిత, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సంధ్యమ్మ ,బండి సుధా, ప్రకాష్, యూత్ కాంగ్రెస్ సునీల్ యాదవ్, దళిత రత్న మేకల మైకల్ , పొడుగు అప్పారావు , ఫణీంద్ర , నితీష్ గౌడ్, నల్లికాంత్ ,లుంగీ రాజు, రాజేష్ గౌడ్, బచ్చు మల్లీ, పి ఆర్ నాయుడు, వనజ ,అరవింద, సుందరి, , బాబ్జి కుమార్, రేణుక పద్మజ ,రాజు ముదిరాజ్, పొన్నం సాయి గౌడ్, గోపాల్ చౌదరి, శేషగిరి నాయుడు, టైగర్ రాజేష్, వెంకటేశ్వరరావు, జహంగీర్ పాష, జితిన్, రాజు , తదితరులు పాల్గొన్నారు.

# మాగంటికి జన్మదిన శుభాకాంక్షలు



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ జన్మదినమును పురస్కరించుకొని ఆ పార్టీ ఎర్రగడ్డ డివిజన్ నాయకులు, కార్యకర్తలు మాగంటికి శుభాకాంక్షలు తెలిపారు. ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షులు డి సంజీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో వారు ఆయనను కలిసి కేక్ కట్ చేయించి సంబరాలు చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హిమాయత్ నగర్‌లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

## ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేసిన కార్పొరేటర్ దంపతులు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు హిమాయత్ నగర్ డివిజన్లో ఘనంగా నిర్వహించారు. మేల్కోటి పార్క్ ,బగీఖాన, ముత్యాల భాగ్ బస్తీల్లో జరిగిన వేడుకలకు కార్పొరేటర్ దంపతులు జి మహాలక్ష్మి, సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. త్యాగాల తెలంగాణ లో దశాబ్ద కాలంగా అట్టడుగు వర్గాల ఆశలు నెరవేరలేదని అన్నారు. తెలంగాణలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ సభ్యుల కు మాత్రమే న్యాయం జరిగిందని అన్నారు. నిండు అసెంబ్లీలో సోనియా గాంధీ చలవతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్న కేసీఆర్.. నేడు రాజకీయ అవసరాల కోసం సోనియాను బలిదేవతగా వర్ణించడం హాస్యాస్పదమని విమర్శించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అట్టడుగు వర్గాల ఆశలను నెరవేర్చేందుకు కంకణభద్దుడై ఉంటాడని వెల్లడించారు. దశాబ్ద కాలంగా రాష్ట్ర గీతం లేకుండా బోసిపోయిన తెలంగాణ ప్రజానీకానికి ప్రజా కవి అంద శ్రీ రచించిన గీతాన్ని రాష్ట్ర గీతంగా ముఖ్యమంత్రి అంకితం చేసిన గొప్పదినం



ఈరోజు అని అన్నారు. మేల్కోటి పార్కులో వాకర్స్ తో కలిసి జెండాను ఎగరవేశారు. అనంతరం గాంధీభవన్, పరేడ్ గ్రౌండ్లో జరిగిన వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని త్యాగాల తెలంగాణ పట్ల తమ అంకిత భావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో భరద్వాజ్, భూషణ్ రావు, జీవీ రెడ్డి, రవీందర్, విజయ్, రమేష్ యాదవ్, అభిషేక్ రెడ్డి, భూషణ్, సురేష్, వట్టికూటి రామారావు గౌడ్, సత్యం గౌడ్, పూర్ణచందర్, నదీమ్, జోసఫ్, రాంరెడ్డి ,రాజేందర్, కృష్ణ ,మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తుంది : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలు అందిస్తుందని, కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తుందని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ అధ్యక్షులు మద్ది నారాయణ రెడ్డి, సాయిప్రకాష్, 23వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి శ్రీనివాసరావు, మందలపు రమేష్ లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కే.ఎస్.ఆర్ మాట్లాడుతూ తెలంగాణాలో భాగమైన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయా డివిజన్ల అధ్యక్షులు తమవంతు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలకంటి లక్ష్మారెడ్డి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, లింగాల గంగాధర్, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సెట్విన్‌ను అన్ని రంగాలలో బలో పేతం కోసం అండగా ఉంటాం

## రాష్ట్ర కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఈ. గంగాధర్




చార్మినార్, మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 90 వేల మంది సంఘటిత, అసంఘటిత రంగానికి చెందిన కార్మికుల పిల్లలకు నైపుణ్యత కలిగిన కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరిగిందని రాష్ట్ర కార్మిక శాఖ అదనపు కమీషనర్, తెలంగాణ బిల్డింగ్ అండ్ ఆధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు సీఈఓ డాక్టర్ ఈ.గంగాధర్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేదికలను ఘనంగా నిర్వహించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కే.వేణుగోపాల్ రావు అధ్యక్షతన జరిగిన కార్యమంలో డాక్టర్ గంగాధర్ చేతుల మీదుగా వివిధ కోర్సులలో శిక్షణ పొంది ఉత్తమ ప్రతిభ కనబరిచిన యువతీ. యువకులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. %చీూూాజ% సెట్విన్, కార్మిక శాఖ సంయుక్తంగా విజయవంతమైన వివిధ కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. నైపుణ్యత కోర్సులలో శిక్షణ పొందిన వారు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తయారు కావాల్సిన అవసరం ఉందని అన్నారు. సెట్విన్ మేనేజర్ మహమ్మద్ అబ్దుల్ మొయిజ్, సూపరింటెండెంట్ లు ప్రసాద్ రావు, రాధా కృష్ణ, కోఆర్డినేటర్ నవీన్ కుమార్, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెట్విన్ లో శిక్షణ మహిళలు నిర్వహించిన ఫాషన్ షో, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. అంతకు ముందు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కే.వేణుగోపాల్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇదిలావుంటే రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పదవ, ఇంటర్ పరీక్షలలో అత్యుత్తను ప్రతిభ కనబరిచిన సంస్థలో పని చేస్తున్న ఉద్యోగుల పిల్లలకు బహుమతులు అందజేసారు.

## అమరుల త్యాగాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ : ఎడ్ల సుధాకర్ రెడ్డి



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః అమరుల త్యాగాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అని బీఆర్ఎస్ పార్టీ అంబర్‌పేట నియోజకవర్గ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా త్యాగల అమరావీరుల కు కోవత్తుల తో నివాళులు అర్పించిన మాజీ అసెంబ్లీ స్పీకర్ మధుసూదనా చారి, అంబర్పేట్ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ ఎడ్ల సుధాకర్ రెడ్డి, జేడీ రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎడ్ల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గులాబీ దళపతి మాజీ సీఎం కేసీఆర్ పోరాటం వల్ల ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదని చెప్పారు. కేసీఆర్ పిలుపు మేరకు మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడిందని, నాడు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల వందలాది మంది తెలంగాణ యువకులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. కేసీఆర్ నిరాహార దీక్షతో ఆనాటి కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి, ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రకటించారని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లింగోజిగూడ డివిజన్ పరిధిలోని లిబర్టీ చౌరస్తా వద్ద జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రవణ్ కుమార్ గుప్తా,నర్రే శ్రీనివాస్ కుర్మా,జూపల్లి ప్రవీణ్ కుమార్, ప్రవీణ్ రెడ్డి,కరణ్ కుమార్, వాసు,శ్రీధర్ గౌడ్, వెంకట్ రెడ్డి, లక్ష్మ రెడ్డి,అక్రమ్ భాయ్,నరేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు. కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్



# అమరవీరుల పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి : ఆకుల సతీష్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాలని బిజెపి నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్ పిలువునిచ్చారు. ఆదివారం తెలంగాణ 10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ప్రగతి నగర్ కోతి బొమ్మ సెంటర్లో జాతీయ పతాకం ఎగరవేసి వందనం సమర్పించి, తెలంగాణ అమరవీరుల పోరాట స్ఫూర్తిని స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రం టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి కన్నా అవినీతి, అక్రమాలు ఎక్కువ అని అయ్యాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వమైన తెలంగాణ అమరవీరుల ఆకాంక్షలకు అనుకూలంగా పనిచేయాలని లేని యెడల తెలంగాణ ప్రజల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించుతారని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు పరిపాలన చేయాలని, అదే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ నిజమైన స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషనాష్ట్ర ఎస్సీ మోర్చ అధికార ప్రతినిధి దాసి నాగరాజు, మైనార్టీ మోర్చా మహిళా ప్రముఖ అమలేశ్వరి, పార్లమెంట్ కోకన్వీనర్ రాజు, సెక్రటరీలు అజయ్ కుమార్, సోషల్ మీడియా కో కన్వీనర్స్ ఉదయ్, సురేష , కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్ రాజు, ప్రధాన కార్యదర్శి భూపాల్ రెడ్డి, ఓబీసీ మోక్ష ప్రధాన కార్యదర్శి ముఖేష్ ఉపాధ్యక్షుడు కుమార్ గౌడ్, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సీత, నవ్య , ఉపాధ్యక్షురాలు మంజుల, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, బీజేవైఎం నాయకులు కృాఎష్ణారెడ్డి, సీనియర్ నాయకులు మురళీకృాఎష్ణ, రచ్చ చక్రధర్, పద్మ ప్రసాద్, ఇతర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల కోసం వారు చేసిన త్యాగమే.. నేడు తెలంగాణ ప్రగతికి స్ఫూర్తిగా నిలుస్తోంది : కొలను హన్మంత్ రెడ్డి




నిజాంపేట్ మేజర్ న్యూస్ : భవిష్యత్ తరాల కోసం వారు చేసిన త్యాగమే.. నేడు తెలంగాణ ప్రగతికి స్ఫూర్తిగా నిలుస్తోందని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కీర్తించారు. ఎందరో వీరుల పోరాట ఫలితం, మరెందరో అమరుల ప్రాణ త్యాగ ఫలితంగా.. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ నిర్ణయంతో ఏర్పడిన తెలంగాణా బానిస సంకెళ్లు తెంచుకుని, స్వేచ్ఛా వాయువులు పీల్చుకుని పది సంవత్సరాలు కావస్తున్న తరుణంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో జరుగుతున్న తొలి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం నిజాంపేట్ బస్ స్టాప్ సమీపాన గల అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి కొలన్ హన్మంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్. ఎం. సి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో పలు డివిజన్ల అధ్యక్షులు పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం కే.ఎస్.ఆర్ మాట్లాడుతూ అవమానాలు, అసమానతలను అంతం చేస్తూ.. ఆత్మ గౌరవ ఉద్యమమే ఊపిరిగా.. అరవై ఏళ్ల కల సాకారం కావడంలో అసువులు బాసిన అమరులను స్మరిస్తూ.. రాష్ట్ర ప్రజానీకానికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజలకు అరటి పండ్లు పంపిణీ చేశారు.

# ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రిలో అంబరాన్ని తాకిన తెలంగాణ రాష్ట దశాబ్ది దినోత్సవ వేడుకల సంబరాలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావంను పురస్కరించుకుని ఆదివారం ఉస్మానియా ఆసుపత్రి ప్రాంగణంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంబరాన్ని తాకాయి. మొదట ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ ప్రత్యేకంగా జాతీక పతకాన్ని ఏగురవేసి, అనంతరం ఆసుపత్రి అదనపు సూపరింటెండెంట్ డా. బి. త్రివేణి,ఆర్.ఎం.ఓ.లతోకల్సి కేక్‌కట్‌చేసి,అందరికి తినిపించారు. అనంతరం ఆసుపత్రి ఆర్.ఎం.ఓ.లు, డా. శేషాద్రి, మహ్మద్ రఫీ,కవిత,సుష్మా,డాక్టర్లు,,నర్సుల బృందం ఇతర విభాగాలకు చెందిన వారంతా ఎంతో ఉత్సాహంతో తెలంగాణ పాటలమీద నృత్యాలు చేస్తూ అందరిని ఎంతో ఆకట్టుకున్నారు. ఉస్మానియా ఆసుపత్రి పాత భవనం ప్రాంగణం అంతా ఆట,పాటలతో దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ అందరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్.ఎం.ఓ.లు, డా. శేషాద్రి, మహ్మద్ రఫీ,కవిత,సుష్మా,డాక్టర్లు,,నర్సుల బృందం ఇతర విభాగాలకు చెందిన వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ ఉత్సవ సంబరాలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నాంపల్లి గృహకల్పలోని టిఎన్‌జివోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ ప్రత్యేకంగా జిల్లా కార్యవర్గ సభ్యులు,ఉద్యోగుల సమక్షంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డా.ఎస్.ముజీబ హుస్సేనీ మాట్లాడుతూ దశాబ్దాలపాటు సాగిన ఉధ్యమాలు,బలిదానాల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రం ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉన్నదని ఆయన గుర్తు చేశారు. అమరుల త్యాగాల పునాదులపైన ఏర్పడ్డ రాష్ట్రం మన తెలంగాణ అమరవీరులకు నివాళులు అని ఆయన చెప్పారు. బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేయాలని,రాష్ట్ర అభివృద్ధికోసం ఉద్యోగులు ఇంకా కష్టపడి ప్రజలకు మెరుగైన సేవలందిస్తామన్నారు. ప్రారంభంలో డా. ముజీబ్‌హుస్సేనీ జాతీయ పతాకాన్ని ఏగురవేసి అందరికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు విక్రమ్‌కుమార్,కె.ఆర్ .రాజ్‌కుమార్,వైదిక్,బి. శంకర్,శ్రీధర్‌నాయుడు,ముఖీం ఖురేషి,మహ్మద్ వహీద్, మిత్రులు ఉస్మాన్ అలీ ఉస్మాని,రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా అఫ్జల్‌గంజ్‌లోని సెంట్రల్ లైబ్రరీలో అన్నదాన కార్యక్రమంను ఏర్పాటు చేశారు.

# కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌కు అభినందనలు తెలిపిన కాలనీ ప్రతినిధులు



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః కార్వాన్ నియోజకవర్గంలోని టోలిచౌకి నీరజ్ కాలనీ, గుడిమల్కాపూర్‌లోని బాలాజీనగర్ కాలనీవాసులు,ప్రతినిధులు ఆదివారం ప్రత్యేకంగా కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌నుకల్సి అభినందనలు తెలియజేశారు. తమ కాలనీల్లోనున్న సమస్యలను సత్వరమే పరిష్కరించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కాలనీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులందరు ప్రత్యేకంగా కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌ను ఘనంగా సత్కరించారు.

# అమరులకో జోహార్లు : కాంగ్రెస్ నేత షరీఫ్




అంబర్పేట, మేజర్న్యూస్ః ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి అంబర్పేట్ డివిజన్, కాంగ్రెస్ సీనియర్ లీడర్, డీసీసీ ఛైర్మెన్ మైనారిటీ డిపార్ట్మెంట్,ఎండీ యాసీన్ షరీఫ్ అన్నారు. ఆదివారం చెన్నారెడ్డి నగర్, కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ కార్యాలయంలో, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా, పార్టీ నాయకులతో, తెలంగాణ ఉద్యమకారులతో, మరియు మహిళ నేతలతో కలిసి కేక్ కట్ చేసారు, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ గారికి కృా ఎతజ్ఞతలు తెలిపారు, ఉద్యమకారులను సన్మానించారు, తెలంగాణ 2001, ఉద్యమకారుడు, బోయి వెంకట రమణ ని, సన్మానించిన యాసీన్ షరీఫ్. అలాగే, ఉస్మానియ ఉద్యమ నాయకుడు, ఎండీఅలీమ్ భాయ్ గారిని, మరియు, వరంగల్ జిల్లా ఎంపీపీ, ఉద్యమ నాయకురాలు, శ్రీ మేడి రామ దేవి గారిని, సన్మానించిన, కాంగ్రెస్ నాయకులు యాసీన్ షరీఫ్ గారు, వారు మాట్లాడుతు ఉద్యమకారులు, తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతగానో పోరాడి రాష్ట్రం సాధించే వరకు, వారి పోరాటప్రతిమ వారి త్యాగాలు మరువలేనివి, తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన, విద్యార్థి వీర యోధులకు, జోహార్, జోహార్, అని మౌనం పాటించి, తెలంగాణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు,, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అశోక్ కుమార్, బి వి రమణ, ఎండీ, అలీమ్ భాయ్,మేడి రామ దేవి, వీరన్న నాయక్, నిజామొద్దీన్, బాసిత్, ఖాజా, హమీద్, జలీల్ భాయ్, సరోజమ్మ, నూరి, మాలాన్, మంగ, సుజాత, రాణి, స్వప్న, షబానా అస్మా, తదితరులు పాల్గొన్నారు,



హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ లో 10 వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పర్సన్ – ఇన్చార్జి ( అధ్యక్షులు ) అదనపు కలెక్టర్ పలని కదిరవన్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసినారు.ఈ కార్యక్రమం లో హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పద్మజ సిటీ సెంట్రల్ లైబ్రరీ గ్రేడ్ – గ్రంథపాలకులు మధన్ మోహన్ ,సిటీ సెంట్రల్ లైబ్రరీ గ్రేడ్ – గ్రంథపాలకురాలు చంద్రకళ , సిటీ సెంట్రల్ లైబ్రరీ గ్రేడ్ – గ్రంథపాలకురాలు ఎమ్.సుబ్బ లక్ష్మి ,తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థ రాష్ట్ర అద్యక్షులు అయోధ్య ,హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘ నాయకులు,కార్యాలయ సిబ్బంది, నగర గ్రంథాలయ సంస్థ సిబ్బంది మరియు పాఠకులు పాల్గొన్నారు **:ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# ఉద్యోగ విరమణ :హైదరాబాద్ గ్రంధాలయ



సంస్థ గ్రేడ్ – 2 గ్రంథపాలకుడు– సుధాకర్ గ్రేడ్ –3 గ్రంథపాలకురాలు రుతు శైలజ పదవి విరమణ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కుల దేవేందర్, ముఖ్య అతిథి నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి పద్మజా ,తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు శాగంటి అయోధ్య, కార్యదర్శి మహేందర్,ఉద్యోగులు మరియు పెన్షనర్లు తుమ్మ సత్యనారాయణ, దాచేపల్లి బుచ్చయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీమా బైపాస్ సర్జరీతో అనారోగ్య సమస్యలు స్వల్పం

- ఈ సర్జరీలో ఛాతీలో ఒక చిన్న కోత చాలు
- ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం ఉండదు - డాక్టర్ ప్రతీక్ భట్నాగర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః 'బీమా బైపాస్ సర్జరీ'తో అనారోగ్య సమస్యలు స్వల్పంగా ఉంటాయని డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ హార్ట్ ఫౌండేషన్ చైర్మన్, మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ తెలిపారు. డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని హోటల్ తాజ్ కృష్ణలో లైవ్ ఇన్ బాక్స్ బీమా బైపాస్ సర్జరీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సదస్సును ముఖ్య అతిగా విచ్చేసిన లతమ ఫౌండేషన్ చైర్ పర్సన్ మాధవీలత కొంపెల్ల ప్రారంభించారు. రెండు రోజుల ఈ కాన్ఫరెన్స్ సోమవారం కూడా జరగనుంది. ఈ సందర్భంగా ప్రతీక్ మాట్లాడుతూ బీమా అనగా బిలటేరియల్ ఇంటర్నల్ మమ్మరీ అర్టరీ అన్నారు. కాలు వాపు లేదా ఇన్ఫెక్షన్ ఉండదన్నారు. ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండా బీమా బైపాస్ సర్జరీ చేయడం వల్ల బ్రెయిన్ 'స్ట్రోక్', కిడ్నీ దెబ్బతినడం, రక్తస్రావం జరిగే ప్రమాదం చాలా తక్కువ అన్నారు. ఈ సర్జరీ తర్వాత నాలుగు రోజులలో రోగులు మెట్లు ఎక్కడానికి సిద్ధంగా ఉంటారన్నారు. బీమా బైపాస్ సర్జరీ 90 శాతం రోగులలో ఇరవై ఏళ్ల తర్వాత కూడా పని చేస్తుందని తెలిపారు. సంప్రదాయ బైపాస్ సర్జరీ సాధారణంగా పదేళ్లు పని చేస్తుందన్నారు. బీమా బైపాస్ సర్జరీలో ఛాతీలో చిన్న కోతతో సరిపోతుందన్నారు. ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం ఉండదన్నారు. ఇది కాస్మెటిక్‌గా కూడా ఉత్తమమైన బైపాస్ సర్జరీ అన్నారు. కాళ్లు లేదా చేతులపై ఎటువంటి కోతలు ఉండవన్నారు. బీమా బైపాస్ సర్జరీని విస్తృతంగా ఉపయోగించడం వల్ల కుటుంబాలపైనా ప్రభుత్వంపైనా ఆర్థిక భారం కూడా తొలగిపోతుందన్నారు. ఎందుకంటే, దీని దీర్ఘకాలిక ప్రయోజనాలు అటువంటివన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లతమ ఫౌండేషన్ చైర్ పర్సన్ మాధవీలత కొంపెల్ల మాట్లాడుతూ డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ హార్ట్ ఫౌండేషన్ సేవలు ఎనలేనివన్నారు. అంతర్జాతీయ సదస్సు నిర్వహణపై ప్రశంసలు కురిపించారు. భారతదేశంలోని ప్రముఖ సర్జన్ల భాగస్వామ్యంతో ఈ సాంకేతికతను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఇది రోగులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. శస్త్రచికిత్స నిపుణులు తమ నైపుణ్యాలను నిరంతరం పెంచుకోవాలన్నారు. అర్హులైన పేద రోగులను జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. సీనియర్ శస్త్రచికిత్స నిపుణులు రాక



బీమా బైపాస్ సర్జరీ గురించి తెలుసుకోవడానికి దేశవ్యాప్తంగా అనేక మంది సీనియర్ శస్త్రచికిత్స నిపుణులు హాజరయ్యారు. ఆస్ట్రేలియా, కెనడా, యూఎస్‌ఏ నుంచి కూడా బీమా బైపాస్ సర్జరీ నిపుణులు విచ్చేశారు. వీరిలో ప్రొఫెసర్ మైఖేల్ వల్లేలీ, ప్రొఫెసర్ పిరోజ్ దేవియర్వాలా, ప్రొఫెసర్ డేవిడ్ గ్లినూర్, ప్రొఫెసర్ మారియో గౌడినో ఉన్నారు. వంద మంది సీనియర్ హార్ట్ సర్జన్లకు హార్ట్ బైపాస్ సర్జరీపై అధునాతన టెక్నిక్స్ పై శిక్షణ ఇస్తున్నారు.

బీమా బైపాస్ సర్జరీ ప్రదర్శన ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ మూడు అత్యాధునిక బీమా బైపాస్ శస్త్రచికిత్సలను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఎలా నిర్వహించాలన్న దానిపై అంతర్జాతీయ అధ్యాపకులతో కూడిన ప్యానెల్ లో చర్చ కూడా జరిగింది. ఈ సర్జరీ సమయంలో వచ్చే సమస్యలను ఎలా పరిష్కరించాలన్న దానిపై కూడా చర్చ నిర్వహించారు. డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ హార్ట్ ఫౌండేషన్ గురించి డాక్టర్ ప్రతీక్ భట్నాగర్ హార్ట్ ఫౌండేషన్ ప్రజలలో అవగాహన కలిగిస్తుంది. గుండె వ్యాధుల నివారణకు అంకితం అయింది. 'లైవ్ ఇన్ బాక్స్ బీమా బైపాస్ సర్జరీ కాన్ఫరెన్స్' కార్యక్రమాల ద్వారా ఫౌండేషన్ దేశవ్యాప్తంగా రోగుల కోసం కార్డియాక్ కేర్, సర్జికల్ టెక్నిక్‌లను ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకుంది.

## కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటితో పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలమేరకు ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ కార్యాలయం వద్ద డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన పలువురు ఉద్యమకారులను కార్పొరేటర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ఫతే నగర్ డివిజన్ పరిధిలోని ఫతేనగర్ ఫ్లైఓవర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నరసాపూర్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కూకట్ పల్లి మేజర్ న్యూస్ :



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సరూర్ నగర్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి ఆధ్వర్యములో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్కూల్ చైర్ పర్సన్ వసంత ముదిరాజ్ పాల్గొన్నారు. కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోనీ కర్మన్ ఘాట్ ఓల్డ్ విలేజ్ మహాత్మ గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి. కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని లెక్చరర్స్ కాలనీ నందు భారస పార్టీ ఏర్పా చేసిన జెండా వందనం కార్యక్రమంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్

# సబ్బండ వర్గాల త్యాగాలతో సిద్ధించిన తెలంగాణ

**నిజాం కళాశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. బీమా**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని నిజాం కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. బీమా జాతీయ జెండాను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బి. బీమా మాట్లాడుతూ ... అమరుల త్యాగాలు, సబ్బండ వర్గాల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. పదేళ్ల తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నదని, అలాగే ఇంకెంతో సాధించాల్సింది ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకించి యూనివర్సిటీలు, విద్యాసంస్థలకు తగిన నిధులు రావాల్సిన అవసరం ఉందని ప్రొఫెసర్ బి. బీమా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణ విద్యారంగం మరింత నాణ్యత ప్రమాణాలతో ముందుకు సాగుతూ విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులకు ప్రిన్సిపాల్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి .ఉపేందర్ రెడ్డి, సోషియాలజీ హెడ్ డాక్టర్ దీకొండ తిరుపతి, అధ్యాపకులు గట్టయ్య, నాన్ టీచింగ్ స్టాఫ్ యాదగిరి, లకావత్ నవీన్, నరేష్, నర్సింగరావు, విజయలక్ష్మి, శ్రీహరి, అలీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: కృష్ణానగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల వ్యవస్థాపకులు, చైర్మన్ శిరీష భవాని శంకర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల చైర్మన్ శిరీష భవాని శంకర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన వీరుల గురించి స్మరించుకోవడం జరిగింది. ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గారు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరణ... అంబేద్కర్‌కి నివాళులు



రహమత్ నగర్, మేజర్ న్యూస్.. ప్రత్యేక రాష్ట్రం అవతరించి 10 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు రహమత్ నగర్ లో అంగరంగ వైభవంగా జరిగాయి. స్థానిక కార్పొరేటర్ సిఎన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో కలిసి సీఎం రెడ్డి పలు బస్తీలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్మిక నగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించి భారతదేశం కోసం ఆనాటి కాంగ్రెస్ నాయకులు చేసిన పోరాటాలను గుర్తు చేశారు. అనంతరం పరేడ్ గ్రౌండ్లో తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనడానికి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలతో కలిసి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నేతలు ఇత్తడి అంతయ్య, వేముల యాదయ్య, అడువయ్య, మన్సూర్, ఇక్బాల్, మోబిన్, సింగారి శ్రీనివాస్, సంజీవరావు, ఆండాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్వాల్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు





ఆల్వాల్, మేజర్ న్యూస్.: ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో తెలంగాణ వనరుల దోపిడీ చేస్తున్న ఆంధ్ర పాలకుల నుండి తెలంగాణా విముక్తి కోరుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 1969 నుండి పోరాటం చేస్తూ ఎందరో వీరులు అమరులయ్యారు. అప్పుడు ఉద్యమాన్ని కొందరు తెలంగాణా నాయకులు చేసిన ద్రోహం వల్ల అణచివేయబడింది. మలి దశ ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామ్మకాలలో ఆంధ్రుల పెత్త నానికి వ్యతిరేకంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ నెత్రుత్వం లో కె. సి. ఆర్ . నాయకత్వంలోఉద్యమం ఉవ్వెత్తున లేచింది. ఉస్మానియా కేంద్రంగా రాష్ట్రం లోని అన్ని కళాశాల విద్యార్థులు, అధ్యాపాకులు, ప్రొఫెసర్ లు, కొదండ రామ్ వంటి ప్రముఖులు ప్రజా సంఘాలు కళాకారులు కవులు, సబ్బండ వర్గాలు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రము కోసం అలుపెరుగని పోరాటం చేశారు. ఎందరో ఉద్యమకారులు ప్రాణ త్యాగం చేశారు. పోలీస్ కిష్టయ్య, శ్రీకాంతా చారీ వంటి వారు అమరులయ్యారు. తెలంగాణ ఉద్యమ తీవ్రతను తెలుసుకున్న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, జై పాల్ రెడ్డి, ప్రతిపక్ష పార్టీ బిజిపి స్ష్మ స్వరాజ్ చొరవ, సహకారం తో తెలంగాణ ప్ర త్యేక రాష్ట్రం ఏర్పాటుకు కరీంనగర్ సభలో చేసిన వాగ్ధానం ప్రకారం పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం గా జూన్ 2, న ప్రకటన చేశారు. 15 సంవత్సరాల పోరాటం, ఎందరో అమర వీరుల త్యాగల ఫలితం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం. తెలంగాణ అవతరణ దినోత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ప్రకటించడం జరిగింది ఇదేరోజు జయ జయ హే తెలంగాణ అందేశ్రీ రాసిన గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా అధికారికంగా ప్రకటించారు. అందులో భాగంగా ఆల్వాల్ సర్కిల్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దునిత్సవాలను ఘనంగా నీవహించారు,. ఆదివారం నిర్వహించిన ఈ వేడుకల్లో మాజీ ఎమ్ ఎల్ ఏ, మైనం పల్లి హన్మంత రావు,,133, డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ తో కలసి ఆల్వాల్ ఈ సేవ కూడలిలో జాతీయ పాఠాకాన్ని ఎగురా వేశారు, అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రో. జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఆ తర్వాత తెలంగాణ ఉద్యమకారులు మూడు డివిజన్ లు 133,134,135, లలో ఉన్న ఉద్యమ కారులను ఘనంగా సత్కరించారు. ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బి. ఆర్. ఎస్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి బి. ఆర్. ఎస్.. ఎం. ఎల్. ఏ., మర్రి శశిధర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ లు 134 డివిజన్ కార్పొరేటర్ చింతల విజయం శాంతి శ్రీనివాస్ రెడ్డి, 135, డివిజన్ కార్పొరేటర్ సభితా అనిల్ కిషోర్ లతో కలసి వేడుకల్లో పాల్గొన్నారు. జాతీయ పాతాకాన్ని ఎగురవేసి, తెలంగాణ తల్లి విగ్రహానికి, జె. యే. సి., ప్రక్కన ఉన్న ప్రో. జయ శంకర్ సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులార్పించి నియోజకవర్గం లో ఉన్న ప్రజలకు శుభాజాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమరుల త్యాగాలను స్మరించుకొని వారికి జోహార్లను తెలిపారు. తెలంగాణ ఉద్యమ కారుల ఆధ్వర్యంలో తెలంగాణ దశబ్ది ఉత్సవ కార్యక్రమం రుక్మిని ఎంక్లేవ్ రైల్వే గేట్ వద్ద వేడుకలను అత్తహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వుట్నాలా కృాఎష్ణ, దయాకర్, సురేందర్ రెడ్డి, శోభన్ బాబు, డోలి సుదీర్, తదితర ఉద్యమ కారులు పాల్గొన్నారు. ఆల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది తో కలసి జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఏ. ఎమ్. సి., నరసింహ్మా రెడ్డి, సురింటెండెంట్ నారాయణ, ఆర్టికల్చర్ అధికారిని, ప్రవీన, వెంకటేష్ సాయి, మున్సిపల్ సిబ్బంది, సురేందర్ రెడ్డి, చంద్ర శేఖర్ పాల్గొన్నారు.ఆల్వాల్ పోలీస్ స్టేషన్ లో సి ఐ., రాహుల్ దేవ్ జెండా ఆవిష్కరణ చేశారు.ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దశబ్ది ఉత్సవాల్లో భాగంగా జెండా ఆవిష్కరణ చేశారు. టి. జె. ఎస్ ఆధ్వర్యంలో... తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా దయాకర్, సురేష్ యాదవ్, దయాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

## వనస్థలిపురం వాసవి శ్రీ నిలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- పెద్ద ఎత్తున పాల్గొన్న కాలనీల వాసులు
- పోరాడి సాధించుకున్న తెలంగాణ అగ్ర ప్రధాన నిలవాలి
- అభివృద్ధే ధ్యేయంగా కలిసి కట్టుగా ముందుకు సాగుదాం
- వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః దశాబ్దాల స్వరాష్ట్ర కలనుసాకారం చేసి అమర వీరుల పోరాటాలు, ఆత్మ బలిదానాలకు ఆయువు పోసిన కాంగ్రెస్ పార్టీ సారధ్యంలోని మన ప్రజా ప్రభుత్వంలో దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న శుభ సందర్భాన అన్ని రంగాల్లో మన తెలంగాణ అగ్రపథాన నిలవాలని వనస్థలిపురం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వనస్థలిపురం డివిజన్ పరిధిలోని వాసవి శ్రీ నిలయంలో కాలనీ వాసులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను కాలనీ వాసులంతా ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. జాతీయ పండుగులతో పాటు ఉత్సవాలను నిర్వహించుకుంటున్న విధంగా కాలనీల అభివృద్ధి కోసం అందరం కలిసి కట్టుగా పార్టీలకు అతీతంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. వనస్థలిపురం డివిజన్ అభివృద్ధే ద్యేయంగా, కాలనీలలో సమస్యలను పూర్తిగా పరిష్కరించడమే లక్ష్యంగా అందరి సహకారంతో ముందుకు సాగుతానని ఈ సందర్భంగా కార్పోరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి సిటీ సివిల్ కోర్టు జడ్జి మురళీమోహన్, వాసవి శ్రీ నిలయం అసోసియేషన్ అధ్యక్షులు కట్ట భరత్, డైరక్టర్స్ ఉమ, విజయలక్ష్మి, అలివేలు మంగ, నర్సింహ్మా, ప్రసాద్, నాగిళ్ల శ్రీనివాస్, రచ్చ ఎల్లయ్య, శంకర్, పద్మావతినగర్ కాలనీ అధ్యక్షులు సంతోష్, రేడియో కాలనీ అధ్యక్షులు కటకం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్, తెలంగాఆ భవన్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవిర్భావ వేడుకలలో ఉప్పల ఎంఎల్ఎ బండారి లక్ష్మారెడ్డి పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ భవన్ లో తెలుగు తల్లి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు,అనంతరం నిర్వహించిన సభలో ఎంఎల్ఎ లక్ష్మారెడ్డి పాల్గోన్ని ఆయన మాట్లాడారు.

# జవహర్‌నగర్ కార్పోరేషన్ కార్యాలయంలో ఘనంగా దశాబ్ది వేడుకలు

**తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియాగాంధిదే : మేయర్ శాంతి కోటేష్‌గౌడ్**

**అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల క్షేమమే లక్ష్యం**



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించిన యూపిఏ మాజీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ కృషి వల్లనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి వేడుకలను కార్పోరేషన్ కార్యలయం ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మేయర్ దొంతగాని శాంతి మాట్లాడుతూ...తెలంగాణ కోసం ఎందరో ప్రాణాలర్పించారని గుర్తుచే శారు. తెలంగాణ ప్రజల చిరకాల కోరిక నెరవేరిందని, అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల క్షేమమే ముఖ్యమని భావించి సోనియాగాంధి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, ఈఘనత సోనియాగాంధికే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో కమిషనర్ ఎల్ తాజ్ మోహన్‌రెడ్డి, డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పోరేటర్లు గొడుగు వేణు, పల్లపు రవి, జమాల్‌పూర్ నవీన్‌కుమార్, శారధమనోధర్‌రెడ్డి, ప్రేమలశ్రీనివాస్, కోఆప్సన్ సభ్యులరాలు శ్వేతముఖేష్, మేనేజర్ ప్రభాకర్, డీఈ మాధవచారి, టిపిఎస్ శ్రవంతి, అకౌంటెంట్ సంగీత, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, పాండు, క్రిష్ణప్ప, సిబ్బంది తదితరులుపాల్గోన్నారు.

# ప్రాణాన్నే పణంగా పెట్టి ఉద్యమాన్ని నడిపించిన మహా నాయకుడు కేసీఆర్ : కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ

దుందిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమానికి ఊపిర్లూది, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించటంలో తన ప్రాణాన్నే పణంగా పెట్టి ఉద్యమాన్ని నడిపించిన మహా నాయకుడు, తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చి .. దేశంలో అగ్రగామిగా నిలిపి దేశం దృాఎష్టిని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్న గొప్ప రాజనీతిజ్ఞుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ముగింపు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న 3రోజుల ఉత్సవాల సందర్భంగా తెలంగాణ భవన్ లో జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ బయదేరుతున్న సమయంలో నంది నగర్ లోని నివాసంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.



సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# ఎన్‌సిపి పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షులుగా ఎజాజ్ బాయ్ నియామకం

## నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు సునీల్ యాదవ్.




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయడంలో తాత్సారం చేస్తుందని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ యాదవ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ జిల్లా పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షుడిగా ఎజాజ్ బాయ్ ని, మహిళా విభాగం అధ్యక్షురాలుగా అంజుమ్ బేగం ను నియమించి వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ యాదవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు ,ఇంటి స్థలం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలస్యం చేస్తే పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున వారికి అండగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. రానున్న జిహెచ్ఎంసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అభ్యర్థులను బరిలో నిలువుతామని అన్నారు. అనంతరం ఎజాజ్ బాయ్ మాట్లాడుతూ.. జంట నగరాల్లో పార్టీ పటిష్టత కోసం తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. రానున్న ఎన్నికల్లో జిహెచ్ఎంసి కార్యాలయం పై తమ జెండా ఎగరవేస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మైనారిటీ విభాగం అధ్యక్షులు మొహమ్మద్ పాషా ,షేక్ అబ్దుల్లా, మహమ్మద్ భాషాదుల్లా తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీ సాయి విద్యాలయ సంస్థ విద్యార్థులకు మెరిట్ అవార్డులను అందజేసిన డిప్యూటీ విద్యాశాఖ అధికారి చిరంజీవి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ముషీరాబాద్ మండల డిప్యూటీ విద్యాశాఖ అధికారి ఎస్. చిరంజీవి మెరిట్ అవార్డులను పంపిణీ చేశారు. ముషీరాబాద్ మండల పరిధిలోని సీతాఫలమండి శ్రీ సాయి విద్యాసంస్థలు విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ క్రమంలో పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ విద్యాశాఖ అధికారి ఎస్. చిరంజీవి, డిప్యూటీ ఐఓఎస్ టి శ్రీనివాస్ రాజు, శ్రీమతి స్వరూపా రాణి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెరిట్ అవార్డులను అందజేయడమే కాకుండా పాఠశాల సిబ్బందికి పాఠశాల తరఫున పదివేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి చిరంజీవి మాట్లాడుతూ మండల స్థాయిలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించడం గర్వకారణంగా ఉందని, నాణ్యమైన విద్యను అందిస్తున్న శ్రీ సాయి విద్యాలయ సంస్థ వ్యవస్థాపకులు వెంకటేష్‌ను వారు అభినందించారు. శ్రీ సాయి విద్యాసంస్థ మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ కే.ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ పదవ తరగతిలో 106 మంది విద్యార్థులు హాజరు కాగా 102 మంది ఉత్తీర్ణులయ్యారు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బందికి పదివేల రూపాయలు చొప్పున నగదును అందజేయడం జరిగింది.

# వింగ్స్ స్పార్టాన్స్ మొట్టమొదటి తెలుగు రియాల్టీ గేమ్ షో




హైదరాబాద్, మేజర్ న్యూస్: రియాల్టీ గేమ్స్ షోలకు క్రేజ్ పెరుగుతోంది. సామాన్యులకు మొట్టమొదటి తెలుగు రియాల్టీ గేమ్ షో వింగ్స్ స్పార్టాన్స్...ఐ కెన్...ఐ విల్ పేరుతో హైదరాబాద్ కు చెందిన వింగ్స్ మోడల్ హబ్ నిర్వహిస్తుంది. యూట్యూబ్ ఫ్లాట్ ఫాం అవన్ ఫ్లిక్స్ రైజ్ అప్ డిజిటల్ సంస్థలతో టై అప్ అయి లైవ్ స్ట్రీమ్ లో తెలుగు రియాలిటీ గేమ్ షోను ప్లాన్ చేసుకుంటున్నామని వింగ్స్ మోడల్ హబ్ వ్యవస్థాపకులు మనోజ్ భార్గవ్ తెలిపారు. నగరంలో నిర్వహించిన ఆడిషన్స్ కి మంచి స్పందన లభిస్తోంది అని సౌత్ ఇండియా నుంచి చాలా మంది అమ్మాయిలు, అబ్బాయిలు పాల్గొన్నారు. యంగ్ టాలెంట్ కు ప్రోత్సాహం అందించేందుకు ఈ షోను రూపకల్పన చేసినట్లు మనోజ్ తెలిపారు. రియాల్టీ షోలో పాల్గొనాలని ఆసక్తి ఉన్న యువతీ యువకులకు చక్కటి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు . రియాల్టీ గేమ్ షోకు సంబంధించిన పోస్టర్ ను, ఆడియో సాంగ్ ను సినీ నటుడు గగన్ విహార్, అఖిల్ రాజ్ , కృఎత్తికా, శాంతి భూషణ్, ఉదయ్, సంధ్య, అంజు, డా సానియా, డాతరుణ్, కమల్, రోహిత్ మరియు మోడల్స్ తో కలసి లాంచ్ చేశారు. దీంతో పాటు మోడలింగ్ రంగంలో రాణించాలనుకునే యువతీ యువకులకు టాలెంట్ ను ప్రదర్శించేందుకు వింగ్స్ మోడల్ హబ్ దోహదపడుతుందన్నారు .

# రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఆర్టీసీ కార్మికులు

- ఆర్టీసీ కార్మికులకు పూర్వవైభవం తెచ్చే విధంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్న సర్కార్
- ఆర్టీసీలో యూనియన్ కార్యకలాపాలు కొనసాగించాలి
- ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలి
- టీజీఎస్ ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి సి రాష్ట్ర నాయకులు కే రాజి రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ ; ఆర్టీసీ కార్మికులకు 1 ఏప్రిల్17 నుండి రావలసిన వేతన సవరణ జూన్ 1 వ తేదీ నుండి అమలు చేస్తూ పెంచిన కొత్త జీతాలు చెల్లించినందున తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రబాకర్ గౌడ్, ఆర్టిసి యాజమాన్యానికి ధన్యవాదాలు తెలువుతున్నట్లు టీజీఎస్ ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కమిటీ ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేసింది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల్లో ఒకటైన 2017 వేతన సవరణను అమలు చేయడాన్ని మరియు సి సి ఎస్ సమస్య పరిష్కరించి లోన్ పెట్టుకుంటే గతంలో సంవత్సరాలైన లోన్ రాకుండ చాల మంది కార్మికులు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడ్డారు. అలాంటిది లోన్ పెట్టిన వారికి వారం లోపో లోన్ చెల్లించే విధంగా పూర్వవు పరిస్థితుల తీసుకువచ్చిన ఈ ప్రభుత్వానికి ఎస్ డబ్ల్యూ యు రాష్ట్ర కమిటీ ధన్యవాదాలు తెలువు తున్నట్లు ప్రకటించారు. 2013 వేతన సవరణ బాండ్లను , డ్రైవర్లకు మాత్రమే విడుదల చేశారని , మిగిలిన క్యాటగిరీలకు కూడా బాండ్ల డబ్బులు విడుదల చేసి 3వ సమస్యను కూడ సంపూర్ణంగా వెంటనే పరిష్కరించాలని కె.రాజిరెడ్డి ఎస్ డబ్ల్యూ యు నాయకులు రాష్ట్ర ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు , ఆర్టీసిలో యూనియన్ల కార్యకలాపాలను వునరు ద్ధరిం చాలని , ఆర్టీసీలో ప్రజాస్వామ్య వునరుద్ధరణపై మరియు ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ అపాయింటెడ్ డే ప్రకటిం చాలి. వెంటనే విధివిధానాల రూపొందించే కమిటీలో యూనియన్లకు ప్రాతినిధ్యం కల్పించాలి. రాబోవు కాలంలో ప్రభుత్వ ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేస్తే ఆర్టీసి కార్మికులకు కూడ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా చెల్లించాలి. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఆర్టీసి కార్మికులకు కూడ మాస్టరు స్కేల్ అమలు పర్చాలనీ కె.రాజిరెడ్డి ఎస్ డబ్ల్యూ యు రాష్ట్ర కమిటీ నాయకులు కోరారు.

# అమరుల త్యాగ ఫలం - నాలుగు కోట్ల ప్రజల ఉద్యమ గళం

## తెలంగాణ రాష్ట్ర సాధన ఫలితం

## రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః నాలుగు కోట్ల ప్రజల ఉద్యమ గళం, అమరుల త్యాగ ఫలితం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ చొరవ వల్లే తెలంగాణ రాష్ట్రం సాధన అయిందని తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రధాన అయిన సోనియాగాంధీకి తెలంగాణ యావత్ కృతజ్ఞతలు తెలుపుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చైతన్యపురిలోని శివాజీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు జాతీయ జెండా ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మల్‌రెడ్డి రాంరెడ్డి, ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ పదేళ్ల తర్వాత అందరి సంపూర్ణ సహకారంతో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే 5 గ్యారంటీలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. రైతు బాగుంటే రాష్ట్రం పచ్చగా ఉంటుందని విశ్వసించే ప్రభుత్వమని, రైతులకు కావాల్సిన అన్ని సదుపాయాలు, ప్రభుత్వ ఫలాలు అందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని తెలిపారు. యువతకు ఉద్యోగ నోటిఫికేషన్లు పరీక్షల నిర్వహణ పారదర్శకంగా నిర్వహించడానికి టీజీపిఎస్సీ ను ప్రక్షాళన చేశామన్నారు. 70 రోజుల్లోనే 30 వేల మంది యువతకు ఎల్బీ స్టేడియంలో ఉద్యోగ నియామక పత్రాలు అందించామని మల్‌రెడ్డి తెలిపారు. మహిళా సాధికారత కోసం మహాలక్ష్మి పథకం ద్వారా ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ సురేందర్‌రెడ్డి, మంజులారెడ్డి, బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి, గుర్రం శ్యామ్‌చరణ్‌రెడ్డి, పన్యాల జైపాల్‌రెడ్డి, జ్యోతి, శరత్‌కుమార్‌రెడ్డి, తిరుమలరెడ్డి, రవికేశవనాయుడు, యాదవరెడ్డి, కిర ణ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ మునిసిపల్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవిర్భవ దినోత్సవ వేడుకలు



దుండిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం దుండిగల్ మునిసిపల్ కార్యాలయంలో దుండిగల్ వురపాలక చైర్ పర్సన్ శంభీవూర్ క్రిష్ణవేణి క్రిష్ణ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, ఎమ్మార్వో సయీద్ అబ్దుల్ మతిన్, కౌన్సిలర్ భారత్ కుమార్, సీనియర్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బాల క్రిష్ణ, నాయకులు, మేనేజర్ నరసింహ, మునిసిపల్ మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నగర పోలీస్ కమీషనరేట్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బంజారహిల్స్ రోడ్ నెం.12లోగల హైదరాబాద్ నగర పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ సి.పి. అడ్మిన్ పరిమళ హానా నూతన్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రత్యేకంగా ఆమె కేక్ కట్‌చేసి,అందరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఏ.డి.ఓ.శ్రీనివాసులు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ ఊర్మిళ,ఎం. సత్యనారాయణ, బిల్డింగ్ ఇన్‌ఛార్జీ ఏ.సి.పి. విజయభాస్కర్‌రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగ ఫలితం.. తెలంగాణ రాష్ట్రం!

## ముఖ్యఅతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ఎండి సుదర్శన్ రెడ్డి






హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ఎంతో మంది అమరవీరుల త్యాగ ఫలితంగానే స్వరాష్ట్రం సిద్ధించిందని ఎండీ సుదర్శన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్ని జలమండలిలో ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యలయంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎండీ సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జలమండలి వినియోగదారులకు, ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు, విద్యార్థుల పాత్ర మరువలేనిదని కొనియాడారు. స్వరాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాల్ని గుర్తు చేసుకున్నారు. పదేళ్లుగా తెలంగాణ కొన్ని అంశాల్లో అగ్రస్థానంలో ఉందని, అనేక విషయాల్లో ముందంజ ఉందన్నారు. డ్యూటీ చేయడమంటే.. దేశాన్ని సేవ చేయడమే అని పేర్కొన్నారు. మనం కూడా విధుల్ని సమర్థంగా నిర్వర్తిస్తూ.. ప్రజలకు మరింత మంచి సేవలు అందించేందుకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డైరెక్టర్ వి.ఎల్. ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, ఆపరేషన్స్ డైరెక్టర్ -2 స్వామి, ప్రాజెక్ట్ డైరెక్టర్ రఘు, సీజీఎంలు, జీఎంలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: గుండ్లపోచంపల్లి లోని ది నైబొర్హుడ్ గేటెడ్ కమ్యూనిటీ లో తెలంగాణ ఆవిర్భావ దినోస్తవంను సందర్భంగా తెలంగాణ తల్లికి పూల మాల వేసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నైబర్హుడ్ నిర్వహణ కమిటీ సభ్యులు తులసి, జయప్రకాష్, నాగరాజు, ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, కాలనీవాసులు, పిల్లలు, పెద్దలు మరియు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని తెలంగాణ అమరవీరులకులకునివాళి అర్పించి జాతీయగీతం ఆలపించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ ప్రజల ఆశయాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన : కూన శ్రీశైలం గౌడ్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రజల ఆశయాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతోందని కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గాజులరామారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల సహకారంతో, అమరుల త్యాగాలతో తెలంగాణ ఏర్పాటు చేసుకున్నామని, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత సోనియా గాంధీదని, సంపూర్ణ సామాజిక విధానం ద్వారా తెలంగాణను అభివృాఎద్ధి చేసుకుందామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు లక్ష్మారెడ్డి, బొబ్బ రంగారావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శివకుమార్, రహమతుల్లా, శ్రీధర్ రెడ్డి, బేకు శ్రీనివాస్, కాంగ్రెస్ నేతలు చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, ఓరుగంటి కృాఎష్ణా గౌడ్, బాలప్ప, ఏర్వ వెంకటరమణ, గుమస్తా మధుసూదన్, శివ, వేణుగోపాల్, టైసన్, కృాఎష్ణమనాయుడు, భూషణం, శ్రీను, జహంగీర్, వెంకటేష్ యాదవ్, నవాజ్, షబ్బీర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం స్టీరింగ్ కమిటి సమావేశం

### కొత్త బైలాస్ రూపకల్పన - సంజయ్‌కుమార్‌కు బాధ్యతల అప్పగింత

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం స్టీరింగ్ కమిటి ఎగ్జిక్యూటివ్ సమావేశం ఆదివారం చైర్మన్ కె. లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న స్టీరింగ్ కమిటి సభ్యులు కమిటి నిర్ణయం మేరకు కొత్తగా రాయబడిన బైలాస్ ను రూపకల్పన చేసి రిజిస్టర్ చేయించాలని నిర్ణయించారు. దీని నిర్వహణను వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం మాజీ జనరల్ సెక్రటరీ కె. సంజయ్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించారు. సంజయ్‌కుమార్‌కు కాలనీ వాసి నర్సింహ్మరాజు సహకారం అందించాలని నిర్ణయించారు. బైలాస్ రిజిస్ట్రర్ అయిన పిదప అట్టి రిజిస్టర్ బైలా ప్రకారం ఎన్నికలు నిర్ణయించుటకు ఏకగ్రీవంగా నిర్ణయించి అట్టి రిజిస్టర్, కొత్త బైలాస్‌మార్పు చేయబడ్డ పుస్తకాలు వారికి అందజేసి ఆదివారం నుంచి స్టీరింగ్ కమిటిని రద్దు చేస్తున్నట్లు స్టీరింగ్ కమిటి చైర్మన్ కె. లక్ష్మయ్య తెలిపారు. సమావేశంలో సభ్యులు కె. శాంతప్ప, నందకుమార్‌పురోహిత్, మహదేవ్ కొంకణి, ఆర్. జగదీష్‌కుమార్, డా. ప్రభాకర్, బి.ఆశోక్‌కుమార్, వి. అనూప్‌కుమార్, ఎన్. అంజన్‌కుమార్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ ఇండియాను తెలంగాణ జోన్‌ను సందర్శించిన, బిఓఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి .ఆర్ రాజగోపాల్, సిజిఎం ఎస్.బి రాయ్

హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి .ఆర్ రాజగోపాల్, సిజిఎం ఎస్.బి రాయ్ తెలంగాణ జోన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను సందర్శించారు. ఎఫ్జిఎంఓ హైదరాబాద్ తెలంగాణ జోనల్ కార్యాలయం మార్గదర్శకత్వంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్లో వివిధ కార్యక్రమాలను నిర్వహించింది. ఎఫ్జిఎంఓ, హైదరాబాద్ తెలంగాణ జోనల్ కార్యాలయంలోని సిబ్బందితో వివిధ సమీక్ష సమావేశాలు జరిగాయి. సిబ్బందితో తన ఇంటరాక్షన్లో, ఈడి పి ఆర్ రాజగోపాల్ పెద్ద లక్ష్యాలను సాధించాలని ఉద్బోధించారు. అతను వివిధ కొత్త పథకాలు ఐటీ,ఎచ్ఆర్ విధానాలలో నవీకరణలను కూడా వివరించాడు. స్థానిక వ్యాపార వర్గాల్లో బ్యాంక్ ఆఫ్ ఇండియా విజిబిలిటీని పెంచేందుకు కృాఎషి చేయాలని సిబ్బందిని ఆయన కోరారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి జోనల్ కార్యాలయంలో ఎమ్ఎస్ ఎంఈ కస్టమర్లతో ఒక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసింది. ఈడి,పిఆర్ రాజగోపాల్, సీజిఎం శారద భూషణ్ రాయ్, జీ ఏం మనోజ్ కుమార్ శ్రీవాస్తవ జడ్ ఎమ్ శిబా ప్రసాద్ బిస్వాల్ వివిధ పథకాల క్రింద వారి కొత్త వ్యాపార అవసరాల కోసం కాబోయే కస్టమర్లతో ఫలవంతమైన చర్చలు జరిపారు. తర్వాత, లక్డీకాపుల్లోని ఎఫ్టీసీఐ లో క్రెడిట్ ఔట్రీచ్ ప్రోగ్రామ్ నిర్వహించబడింది. బ్యాంక్ సిబ్బంది వివిధ ఎస్ఎమ్ఈ బ్యాంక్ యొక్క రిటైల్ ఉత్పత్తుల గురించి కస్టమర్లకు అప్డేట్ చేసారు. ఈ కార్యక్రమంలో,బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైల్, ఎస్ఎమ్ఈ అగ్రి విభాగాల క్రింద 127 కోట్ల మేరకు రుణాలను మంజూరు చేసింది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిఆర్ రాజగోపాల్ 30 మందికి పైగా వినియోగదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. అంతకుముందు మే 31న తెలంగాణలో బ్యాంక్ ఆఫ్ ఇండియా వనరులకు ఎక్కువగా సహకరిస్తున్న తమ డిపాజిట్ కస్టమర్ లతో బ్యాంక్ ఆఫ్ ఇండియా సమావేశం నిర్వహించింది.




ప్రధాన కార్యాలయం నుండి చీఫ్ జనరల్ మేనేజర్ శారద భూషణ్ రాయ్ సమావేశానికి అధ్యక్షత వహించారు. చాలా కాలం నుండి బ్యాంక్ ఆఫ్ ఇండియాతో అనుబంధించబ డిన 30 కంటే ఎక్కువ అధిక నెట్ వర్త్ కస్టమర్లు ఈ కార్యక్రమంలో సత్కరించారు.ఈ కార్యక్రమం లో జీఎం మనోజ్ కుమార్ శ్రీవాస్తవ, జోనల్ మేనేజర్ శిబా ప్రసాద్ బిస్వాల్ తదితరులు పాల్గొన్నారు. ఇంటరాక్షన్ సందర్భంగా, సీజీఎం శారద భూషణ్ రాయ్ కస్టమర్లు తమ నిరంతర ప్రోత్సాహానికి ధన్యవాదాలు తెలిపారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా తన కస్టమర్లకు మెరుగైన సేవలను అందించడానికి నిరంతరం కృాఎషి చేస్తుందని హామీ ఇచ్చారు. సిజీఏం శారద భూషణ్ రాయ్ మాట్లాడుతూ, తెలంగాణలో బ్యాంక్ తన శాఖల విస్తరణను ప్రారంభించిందని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కొత్త శాఖలను ప్రారంభించడం ప్రారంభించిందని తెలిపారు. 01 జూన్ నుండి, బ్యాంక్ ఆఫ్ ఇండియా 666 రోజులు - ఛాంపియన్ ఫిక్స్డ్ డిపాజిట్ అనే కొత్త ఉత్పత్తిని ప్రారంభించింది, ఇది డిపాజిట్లపై 7.30%, 7.95% పి ఎ వరకు చాలా ఆకర్షణీయమైన రాబడిని అందిస్తుంది. సూపర్ సీనియర్ సిటిజన్ల కోసం 666 రోజుల పాటు 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్ మొత్తానికి. బ్యాంక్ ప్రీమియం వడ్డీ రేట్లతో నాన్-కాల్ చేయదగిన డిపాజిట్ పథకాన్ని కూడా ప్రారంభించింది. ఈ పథకం ఒక సంవత్సరం అంతకంటే ఎక్కువ మూడు సంవత్సరాల వ్యవధి వరకు డిపాజిట్ల కోసం. సిజీఏం శారద భూషణ్ రాయ్ ఈ కొత్త సురక్షితమైన పెట్టుబడి పథకాల లో పెట్టుబడి పెట్టవలసిందిగా కస్టమర్లలో ఉన్న సభ్యులను అభ్యర్థించారు.



కాప్రా, మేజర్ న్యూస్.. తెలంగాణ ఆవిర్భావ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా చక్రిపురం కాలనీలో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు. .ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి.ఉపాధ్యక్షులు డిఎం కొండారెడ్డి .ఎస్ అశోక్ .సంయుక్త కార్యదర్శి ఎన్ జగన్మోహన్ రెడ్డి .జి మురళి.వెంకటేష్ గుప్తా .సలహాదారులు మాన్సింగ్.ఎం వేణుగోపాల్ రెడ్డి.గంగిరెడ్డి.వెంకటడ్డి.నాజీర్.యాకయ్య.జానకిరామ్.భాస్కర్ .భూపాల్ రెడ్డి .రాజు.తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి ఎమ్. పి. గా ఈటల రాజేందర్ గెలువును కోరుతూ ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు

ఆల్వాల్, మేజర్ న్యూస్ : బీజేపీ సినీయర్ నాయకులు దండుగుల వెంకటేష్ ఆధ్వర్యంలో తోట ముత్యాలమ్మ దేవాలయంలో మల్కాజ్గిరి పార్లమెంట్ ఆభర్తి బీజేపీ ఈటల రాజేందర్ గెలువును కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రంస్మలో 108కొబ్బరికాయలు కొట్టి బీజేపీ ఆభర్తి గా ఈటల రాజేందర్ భారీ మెజారిటీ తో విజయం సాధించాసలని అమ్మవారిని కోరాసారు. ఈ కార్యక్రమంలో ఈటల రాజేందర్ హసజరై అమ్మ వేసారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మ వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ గౌడ్, అజయ్ రెడ్డి, చింతల మాణిక్య రెడ్డి, సుజాత, పద్మిని, తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఈ టలను ఘనంగా సన్మానించారుచ





కాప్రా, మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ బస్టాండ్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకలలో స్థానిక కార్పొరేటర్ బోంతు శ్రీదేవి పాల్గోని జెండా అవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఎందరో మహానీయులు ప్రాణ త్యాగ పలితమే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్,గొపాల్ యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

# వైభవంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ★జాతీయ పతాకావిష్కరణలో అధికారులు, ప్రజాప్రతినిధులు



కందుకూరు, మేజర్‌న్యూస్(జూన్ 02): తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు,గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలో జాతీయ పతాకం ఆవిష్కరించారు.ఆర్డీవో కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆర్డీవో సూరజ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.సీఐ ఎండి మక్బుల్ జానీ, ఎస్ఐలు



శ్రావణ్,సైదులు, డిటీ రాజు, తాహాసీల్దార్ కార్యాలయంలో తాహాసీల్దార్ కె.గోపాల్,జాతీయ జెండా ఆవిష్కరించారు.నయాబ్ తహాసీల్దార్ తాజుద్దీన్, ఆర్ఐ శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్ సురేందర్,సిబ్బంది పాల్గొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మంద జ్యోతిపాండు జెండావిష్కరణ చేశారు.ఎంపీడీవో సరిత, వైస్ ఎంపీపీ గంగుల శమంతప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ రాజమ్మ, ఏపీఎం కవిత, కోఆప్షన్ సభ్యులు సులేమాన్, తదితరులు పాల్గొన్నారు.పీఏసీఎస్ సొసైటి ఆధ్వర్యంలో చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి,సీఈవో యాదగిరెడ్డి ఏసీఈవో రాములు,డైరెక్టర్‌లు పాండురంగారెడ్డి,ఆనంద్, పర్వతాలు, అంజమ్మ,యశోద, నాయకులు దేశం కృష్ణారెడ్డి, దర్శన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రత్యేక అధికారులు,





పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాన్ని ఆవిష్కరించారు.




# అక్రమంగా గ్యాస్ ఫిల్లింగ్ చేస్తున్న యువకుడు అరెస్ట్

ఎర్రగడ్డ, మేజర్ న్యూస్. ఇంటి గ్యాస్ సిలిండర్ నుండి చిన్న సిలిండర్‌లో అక్రమంగా ఫిల్లింగ్ చేసి విక్రహిస్తున్న యువకున్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. వివరాలు.. బోరబండ పీఎస్ పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్ ప్రేంనగర్‌కు చెందిన షేక్ సలీం కుమారుడు షేక్ అయూబ్ (30) నిర్వహిస్తున్న రాయల్ లైట్ హౌజ్ దుకాణంలో గత కొంత కాలంగా ఇంటికి ఉపయోగపడే ఎచ్‌పీ గ్యాస్ సిలిండర్ నుండి పైప్ ద్వార చిన్న సిలిండర్‌లో అక్రమంగా ఫిల్లింగ్ చేస్తు విక్రహిస్తున్నాడు. సమాచారం అందుకున్న వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆకస్మిత తనిఖీ చేశారు. అతని వద్ద గ్యాస్ రీఫిలింగ్ కిట్ , వేయింగ్ మిషిన్, 2 ఎచ్‌పీ గ్యాస్ ఫుల్ సిలిండర్లు, 7 చిన్న సిలిండర్లు లభ్యం కావడంతో అయూబ్‌ను అదుపులోకి తీసుకొని బోరబండ పోలీసుస్టేషన్‌లో అప్పజెప్పారు. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఇన్స్‌పెక్టర్ వీర శేఖర్ తెలుపుతూ ఎలాంటి బద్రత లేకుండా పైప్ ద్వార గ్యాస్ ఫిల్లింగ్ చేస్తున్న సందర్భములో ప్రాణనష్టం అలాగే ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉంటుందని ఇలాంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవ వేడుకలు ఆదివారం కూకట్ పల్లి నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అల్లాపూర్, మూసాపేట్, భరత్ నగర్ తదితర ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు భరత్ నగర్ లో ఏర్పాటు చేసిన జాతిపిత గాంధీ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు బండి రమేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన దేవతగా సోనియాగాంధీని అభివర్ణించారు. స్వయంకృాఎషితో తెలంగాణ అని రంగాల్లో అభివృాఎద్ధి చెందాలని ఈ సందర్భంగా రమేష్ ఆకాంక్షించారు. మూసాపేటలో చున్ను పాషా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యం శ్రీరంగం, నాగిరెడ్డి, తూము వేణు ,కర్క పెంటయ్య, పుష్ప రెడ్డి , విట్టల్ రెడ్డి, ర్ష్మ ,తూము సంతోష్ ,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## జల్ పల్లి కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 02):జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అబ్దుల్లా బిన్ అహ్మద్ సాది, కమిషనర్ వాణి రెడ్డి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపల్ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతోమంది అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రమని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్, పందెం కొండల్ యాదవ్, శంషుద్దీన్, మున్సిపల్ మేనేజర్ సుదర్శన్,మున్సిపల్ అధికారులు రతన్,శ్రీనివాస్, చందు,ఖాజా,శ్రీనివాస్ రెడ్డి,సిరాజ్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముడిమ్యాల సొసైటిలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూన్ 02) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముడిమ్యాల సహకార సంఘం కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిపారు. ఈసందర్భంగా పీఏసీఎస్ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి జాతీయ జెండా ఎగరవేసి అమరవీరులను స్మరించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎంతో మంది బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ అభివృద్ధికి తెలంగాణ ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో అగ్రస్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజానీకానికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా పద్మశాలి పొదుపు సంఘం వార్షికోత్సవ వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ )జూన్ 02):శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘం 19వ వార్షికోత్సవాలు ఆదివారం శ్రీరామ కాలనీలో ఘనంగా జరిగాయి.బాలాపూర్ మండల్ జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పొదుపు సంఘం భవనంలో ఉదయం 9:30 గంటలకు పద్మశాలి పొదుపు సంఘం పాలక మండలి సభ్యులు శ్రీ భక్త మార్కండేయ స్వామికి పూజాది కార్యక్రమాలు నిర్వహించి, సంఘ ఉద్దేశ్యము గురించి సంఘ సభ్యులకు వివరించారు.సంఘంలో అప్పులు,వడ్డీలు,ఆలస్య రుసుము,సంఘ బీమా పథకము,కళ్యాణ జ్యోతి నిధి, విపత్ సహాయ నిధి,పెన్షన్ డిపాజిట్లు, పెన్షన్ నిధి,భవన నిధి,మరణ ఉచిత సహాయము లాంటి పథకాల ద్వారా సంఘ సభ్యులకు అందే ప్రయోజనాల గురించి వివరించారు.ఈ సందర్భంగా సంఘం నిర్వాహణలో సహకారం అందిస్తున్న సంఘ సభ్యులకు,శ్రేయోభిలాషులకు సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో పాలక మండలి అధ్యక్షులు మసున రవికుమార్,ఉపాధ్యక్షులు కొంపల్లి తిరుపతయ్య, ఉపాధ్యక్షులు వగ్గు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బీమనపల్లి వెంకటేష్, కోశాధికారి కె శ్రీకాంత్, సహాయ కార్యదర్శి పల్లాటి సంగీత,కోశాధికారి గుద్దేటి బిక్షపతి,పాలక వర్గ సభ్యులు పున్న విష్ణు, గద్దె ఆంజనేయులు, పాలాది శ్రీనివాస్, నామని కృష్ణ, పుప్పాల శ్రీనివాస్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి ఆదుకుంటుంది. దుడ్డు ప్రణయ్



గండిపేట్ మేజర్ న్యూస్ ( జూన్ 02)తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద నివాలు అర్పించిన ఎన్ ఎస్ యు ఐ రాజేంద్రనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు దుడ్డు ప్రణయ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాదిమంది పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని తెలిపారు. ఎంతోమంది బలిదానాలు చేసుకుంటున్నారని వారి బలిదానాలు వృధా పోకూడదని సంకల్పంతో నాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకులు ఉదయ్, బాబ్జీ, అరవింద్,పొన్న సాయి మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్, తెలంగాణ రాష్ట్ర అవతర దినోత్సవ సందర్భంగా అదివారం మల్లాపూర్ అమర వీరుల స్మారక స్తూపానికి ,తెలుగు తల్లి విగ్రహనికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,కార్పేరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ పందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో అలుపెరగని పోరాటం చేసి ప్రాణ త్యాగాలు చేసిన అమర వీరులను ప్రతి ఓక్కరు స్మరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,పార్టీ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు..



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గన్ పార్క్ వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించిన టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్స్ పొన్నం రవీందర్ యాదవ్, సత్యనారాయణ గుండ్ల పల్లి, ఎస్ ఎస్ రావు, రమణా రావు, వెంకటేష్ గడ్డం , సురేష్ తదితరులు

**కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్.**